The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును

10334

సం॥ చందా రూ ౬-౦-౦
అర్థ ,, ,, ౩-౧౨-౦
విడి పత్రిక ౦-౧-౪

హైదరాబాదు, (దక్కన్.)
GOLCONDA PATRIKA
HYDERABAD, (DN.)

ఒకవారము తరువాత ప్రాత. ప్రతికోరిన వారికి పరిమితి లేదు.

సంపుటము ౬ } శా. శ. ౧౮౪౪ అంగీరస నామ సం॥ కార్తీక శు॥ ౧ శనివారము 5-11-22 { సంచిక ౯౦

హైదరాబాదు రాష్ట్రమున పశుపోషణ

(టి. ఎ. కొలిన్సుగారి వ్యాసమున కనువాదము)

హైదరాబాద రాష్ట్రమున పశువుల సంఖ్య తక్కువలేదు. ఈ రాష్ట్రమున మంచి జాతియే గాక చుట్టుపట్టు బ్రిటిషు హిందూస్థానములోగల మంచిజాతి పశువులుగూడ గలవు. భారత దేశమందు పశువుల లెక్కచూచిన తర్వాత యీ రాష్ట్రమున పశువుల సంఖ్య యభివృద్ధియందే యున్నదని తెలియుచున్నది. ఇతర ప్రాంతములతో సరిపోల్చిన యేమాత్రము పశువుల సంఖ్య తక్కువ కానరాదు. పోయిన అయిదు సంవత్సరములలో ప్రతిశతి ౨౦ వంతు పశుసంఖ్యలో హెచ్చయినది. ఈ దిగువ ప్రస్తుతపు సంఖ్యలు చూపబడు చున్నవి.

కోడెలు	—	౬౫౦,౫౬౬
ఎద్దులు	—	౩,౪౦౬,౪౪౩
ఆవులు	—	౨,౮౪౬,౩౯౦
లాగెలు	—	౨,౬౪౬,౯౩౩
దున్నపోతులు	—	౫౮౦,౬౩౬
బఱ్ఱెలు	—	౧,౨౪౦,౧౩౨
దూడలు	—	౧,౨౮౨,౧౬౩
		౧౨,౬౫౬,౨౬౫

ఇందుకు బొంబాయి ప్రాంతమున, ౧౧,౬౯౫,౯౮౬ పశువులును, మరియు మధ్య రాష్ట్రములలో ౧౪,౩౬౬,౬౮౬ పశువులు కలవు. ప్రతి చదరపుమైలు, మరియు ప్రతిశతి జనసంఖ్యనుబట్టి చూచినను, పశుసంఖ్య చుట్టుముట్టు బ్రిటిషు ప్రాంతములతో సరికూగుచున్నది.

కనుకనే హైదరాబాద రాష్ట్రమున ఎద్దులు ఆవుల సంఖ్య హెచ్చుగ యున్నదని చెప్పవచ్చును. కాని జిల్లాలలో మంచిరకపు పశువు లేకుండుటయే గాక ప్రస్తుతముండెడి రకముకూడ చెడిపోవునే భయము కలుగు చున్నది. ప్రస్తుత శాస్త్రమేమి, లోగ పాశ్చాత్యులు సంపాదించిన


యని [illegible] రెండు [illegible] పశువులు కావలయుననిన మంచిజాతి పశువులు కావాలయునని కాక మంచివిత్తపు కోడెలను పెంచవల యునని చాటుచున్నవి దురదృష్ట వశముచేత రాష్ట్రమున పశుపోషణ జ్ఞానము చాల తక్కువ. ప్రస్తుత విధమే నిలచియుండిన మంచిరకపు పశు జాతి పూర్తిగ నశించిపోవును. ప్రస్తుతమున ఎద్దులు రెండువిధముల పెంపగు చున్నవి ఒక విధము ప్రత్యేకపశు పోషకులు వ్యాపారమునకై కాకేసి యావుల వలన రెండవది సాధారణముగ వ్యవ సాయకులు తమ పనులకై మరియు పాలకై పెం చెడి యావుల వలన ప్రత్యేక పశుపోషకులు విశే షముగ తెలంగాణా జిల్లాలగు ఆదిలాబాద, కరీం నగరము, వరంగల్లు మరియు మహబూబు నగర ప్రాంతములందు కలరు వీరు బంజరి కులమునకు చెందినవారై యుందురు వీరు గుంపులు గుంపులు గ పశువులను పెంచి ఎంతో జీవితము గడుపు చుందురు. వర్షాకాలము శీతాకాలములందు రాష్ట్రమున విశేషముగ మేత నీళ్లు లభించును కాని యెండాకాలమున అట్టివి సరిగ లభించవం దున పొరుగు బ్రిటిషు ప్రాంతములకు ముఖ్యముగ [illegible] వెళ్లుచుందురు వీరు ప్రత్యేక పశు పోషకులైనను తమ గుంపులను ఎట్లు వృద్ధికి తేవలయునో వారికి తెలియకున్నది ఒకేజాతినుంచి పశువులను పెంచడము మంచి దనే భావము వారిలోలేదు కనుక నేడు అన్ని రకపు పశువుల నొకే గుంపునందు [illegible] చేత ఆ ఆ జాతులకుండెడి గుణము లన్నియు నన్నగిల్లు చున్నవి.

మహారాష్ట్ర ప్రాంతము, ముఖ్యముగ గోదా వరి మంజీరా నదుల మధ్య నాందేడుకు దక్షిణము బీదరుకుత్తరము ఉస్మానాబాదుకు తూర్పున యుం డెడి భూమియందు దేవరీణి జాతియనెడి పశు వులు పెంచబడుచున్నవి వీనిని పెంచెడివారు ప్రత్యేక పశుపోషకులే కాక, దేశముఖులు మరి యు విశేషముగ వ్యవసాయము కలవారై యు న్నారు వీరికి పశుపోషణ పద్ధతులు కొన్ని తెలి యును. పశువులను తాము పెంచవలెనే పెంచేగా మంచి విత్తపు కోడెలను హెచ్చుధర లిచ్చి [illegible] అట్టి వాటిన్నియు ధూపాకే యుపయోగించెదరు [illegible] దేవనీని జాతిని నెలకొ ల్పించుటకు కారకులైయున్నారు

ప్రస్తుతమున రాష్ట్రములో జెటపముగ పశుజాతి నశించుచున్నదో స్పష్టముగ చూడవలయు [illegible] ముఖ్యముగ తెలంగాణ ప్రాంతములయం దు పశువులస్థితి చాల హీనముగను [illegible] భూముల [illegible] [illegible]

[illegible]

[illegible] రాష్ట్రములో [illegible] నిర్మలకొండ జాతి దే [illegible] ఘాటిజాతి, శివాకి డాంగి జాతి [illegible] [illegible] బీదరు జిల్లాలోని దేవయా [illegible] పశు [illegible] కలిగినది. ఈ పశువులు బరువులు లాగుటకు శ్రేష్ఠమైనవి. ఇవి



పెద్దవిగను, దృఢముగను, ముఖ్యముగ మరఠ్వాడ ప్రాంతమున రేగడినేలలను దున్నుటకు బాగ పనికివచ్చును. వీనిలో చురుకుదనము తక్కువ. కాని వీనికుంత బలము, కష్టమునకోర్చెడి పశువు భారతదేశమందెచ్చటనైనను గానరాదు. వీని యదృష్టమేమోకాని మహారాష్ట్ర ప్రాంతమందంతటను ప్రత్తి విశేషముగ పండును. కనుక ప్రత్తి విత్తులు జొన్నచొప్ప రెండును వీనికి ముఖ్యాహారములు. కుణబి రైతులు చాల శ్రద్ధతో వీనిని కాపాడెదరు. వీరికి తమ యావుల పాలు విక్రయించు వాడుక చాలతక్కువ ఆవుల పాలన్నియు దూడలకే విడిచిపెట్టెదరు. దేవయాని యావులు బాగ పాలనిచ్చును. కాని పాలపై శ్రద్ధతక్కువ, ముందు కృషిసలిపిన మహారాష్ట్రపు చిన్నబిడ్డలకు కూడ దేవయాని యావుల పాల నిప్పించవచ్చును.

రెండవజాతి «మాల్వి" పశువులు ఇవి కృష్ణాతుంగభద్రా నదులమధ్య మంచి సారవంతమైన భూములలో పెంచబడుచున్నవి. ఈ జాతి మద్రాసు రాష్ట్రములలో కూడ కలదు. ఇవి రాష్ట్రమంతటను వ్యాపించియున్నవి. ఎద్దులు పొట్టిగను [illegible] కాని శ్రద్ధవహించి బాగ మేతపెట్టిన మంచి పుష్టికలిగినవై యుండును. సరిగ మేతలేక చాలచిక్కి కవి కొన్నికొన్ని గ్రామములలో చిక్కిపోయి కృశించియుండుచున్నవి. ఇవి యేయే ప్రాంతములందున్నవో అక్కడి నేలలు యెఱ్ఱనేలలు. వీనిలో ప్రత్తి పంట చాలతక్కువ. వీనియందు పండే పంటవలన మంచిమేత దొరకక ముఖ్యముగ ఎండకాలములందు చాల శ్రమజరుగును. ఎంతవరకైతే యీ భూములయందు వ్యవసాయము అభివృద్ధిచేసి మంచిమేతకు మార్గము కల్పించబడదో అంతవరకు మాల్వి వంటి పెద్దజాతి పశువులను కాపాడుట కష్టము.

ఇంకొకజాతి «యమ్మగమహాలు,, యని పిలువబడుచున్నవి. ఈ విత్తనము మైసూరు ప్రాంతమునుండి తేబడినది. ఇవి మహబూబునగరమునకు దక్షిణభాగమున చాలవఱకు పెదగంగా నదిపొడుగున కనబడుచున్నవి. వీనిరంగు ఎఱుపుగను తెలుపు ఎఱుపుగను తెల్లని ముఖములుగల నలుపు తెలుపు వర్ణము కలిగియుండును. ఇవి దేవయాని జాతికి కలిసినట్లుండును. కాని మాల్వి రకమునకేమాత్రము చెందవు. వీని నోపలు ఎత్తుగాక పల్లముగ నుండును ఇవి బెరారు ప్రాంతమునకు చాలవఱకు కెగుమతి యగుచుండును. ఇవి దున్నుటకు మంచి యుపయోగకరమైన పశువులు.

మంచిజాతి పశువులను కాపాడి వృద్ధిచేయుటకు రెండు మార్గములు కలవు మొదలు పనికిరాని విత్తనపు కోడెలను దూరము చేయవలయును రెండవది మంచిజాతికి చెందిన శ్రేష్ఠమైన విత్తనపు కోడెలను పెంచవలయును. ఇట్లు చేయుటవలన కొలది ఖర్చులతో మంచిజాతి పశువులను కాపాడుటయే కాక పాలకు పనికి యుపయోగపడు పశువులను తయ్యారు చేయవచ్చును. కృష్ణా భూములలోని యావులు బాగ పాలిచ్చునవి కనుక సులభముగ మంచియావులను ఎద్దులను తయ్యారు చేయవచ్చును. మాల్వి జాతిలో పాలుతక్కువ వీనిని వృద్ధికి దెచ్చుటకు చాలకాల మవసరముండును. ఈ రెండుజాతులలో ప్రస్తుతము పాలసంగతివిడిచి మంచియెద్దులను తయ్యారు చేయవలసియున్నది. వ్యాసకర్త నమ్మకమేమేకాక యితరయనుభవజ్ఞుల యభిప్రాయ మేమన పాలకు పనికి వచ్చెడి పశువుల పోషణము ముమ్మరము చేయవచ్చును- హైదరాబాద నగరమునకు సమీపమున పశుపోషణాలయ 'మొకటి స్థాపించబడియున్నది. ఇక్కడ మేత యెంత దొరకక పోయినను బాగ విచారణ చేసుకునే యనుకూలములు కొన్నికలవు. దీనికి ముఖ్యము, పాలకు మంచి యంగడి దొరకుటయే కాక హెచ్చు ధరకూడ వచ్చును. దీనివలన పోషణాలయము ఖర్చులు తగ్గిపోవును ప్రస్తుతము మాల్విజాతి యావులు తక్కువ పాలునిచ్చుటచే మఱియు కొన్ని యావులను కొన్ని యీతలతరువాత పనికి రాకుండుటచే వీనివలన ఫలించు పాడి పశువు అంతగ లాభకరముగ నుండుటలేదు. ఈ యావులయందు పాలభివృద్ధి గాంచినకొలది, పోషణాలయపు ఖర్చులు తగ్గుటయేకాక ప్రభుత్వమునకు లాభముకూడ కలుగగలదని నమ్మనగును. ఇంకొక మేలేమన పోషణాలయమందు నవీన పద్ధతి పాలయంత్రమొకటి యేర్పాటు చేసినజనులకు బోధనోపయోగమునకే కాక కొంతవఱకి ప్రత్యేకముగ పాల పోతమునకు తయ్యారు చేయనగును. ప్రస్తుతమున కొలది పశువులే యుంచబడియున్నవి. కనుక ఇతరులు కోరిన కొన్ని కోడెలే లభించును. ముందుకు కరీంనగరమునకు తూర్పుభాగమున మంచి కంచెభూముల మాల్వి గుంపుకై పోషణాలయ మొకటి స్థాపించుటకు వీలున్నది. అట్లుండు హిమాయతు సాగరపు పోషణాలయమునందు కృష్ణాభూమియావుల పెంచబడును [illegible] విత్తనజాతికోడెల నేవిధముగ రాష్ట్రమంతటను వ్యాపింపజేయవలయునో నిర్ణయించవలెను. ఒకవిధము ప్రత్యేక పశుపోషకులకు మంచివిత్తనపు కోడెల నివ్వవలెను [illegible] గ్రామాదులకు పంపుచుండవలయును ప్రస్తుతము మహబూబునగరమునకు దక్షిణప్రాంతమునగల మునాగ్రామమున నొకపోషణ విధానము జరుగుచున్నది. ఇక్కడ «అమ్మగమహాలు" పశువులు పెంచబడుచున్నవి. మైసూరునుండి యీజాతికిచెందిన పది మంచివిత్తనపు కోడెలను దెచ్చి యీగ్రామాదులకు నివ్వనైనవి, అయితే ఒకపర తుకటుంబ గ్రామములలో యుండబడే కోడలన్నియు [illegible] నెరు కొట్టవలయును. [illegible] క్రొత్తవిత్తనపు కోడెలచేతనే అవి నుకల్పించవలయును. ఒకవేళ ఇట్లిట్లైతే సరిగాని తేలిక ప్రత్యేక పశుపోషకులు మంచివిత్తనపు కోడెలకై పాటుపడగలరు. అప్పుడు వారికే విశేషముగ శ్రద్ధవహించుటకు ప్రోత్సహించవచ్చును. దీనితోపాటి గ్రామాధికులయందు కూడ మంచికోడెల యవసరమున్నస్థలములందు పైవిధముగ విత్తనపుకోడెలను నుంచబడును.

ఈ వ్యాసమునకు సారాంశమేమన ప్రభుత్వమువారు పశువులయభివృద్ధికై గ్రామస్థులకు తమకు పనికిరాని విత్తనపుకోడెలను నెరువేయుటకు ప్రోత్సహించుచున్నారు. ఇంకను రాష్ట్రీయపశుజాతులను కాపాడుటకై విత్తనపుకోడెలను యిచ్చుచున్నారు.

3 వ రౌండు టేబిలుసభ

బ్రిటిషు ప్రతినిధులు

లండను, నవంబరు. 3:—

నిన్నరాత్రి వింటర్టను ప్రభువుగారు రౌండు టేబిలుసభలో బ్రిటిషువారితరఫున పనిచేయుదురని తెలుపబడెను. రీడింగుప్రభువుగారును, లోథియను ప్రభువుగారును కూడ బ్రిటిషువారి ప్రతినిధులుగా 3వ రౌండుటేబిలుసభలో పనిచేయుదురు. (అ. ప్రె.)

పురుషోత్తముదాసుగారు ఇండియన్ మర్చెంట్సు చేంబరు ప్రతినిధికాజాలరు

ఇండియను మర్చెంట్సు చేంబరు తీర్మానము

పురుషోత్తమదాసుగారు [illegible] రౌండుటేబిలుసభకు పోవుటకు సమ్మతించిరి. ఇండియను మర్చెంట్సు చేంబరుకమిటీవారు దీనిని విచారించుటకై సభ [illegible] గాంధీయనువారు పురుషోత్తమదాసుగారి చర్యను [illegible] ఒకతీర్మానము నుపపాదించిరి. పోయినమార్చి నెలలోనే ఇండియన్ కామర్సు చేంబర్ల ఫెడరేషను గావించియుండిన తీర్మానమనుసరించి పురుషోత్తమదాసుగారుగాని మరి యెవరుగాని భారతవణిక్కులతరఫున మాటలాడుటకు తగరని యీ తీర్మానము సూచించుచుండెను.

పురుషోత్తమదాసుగారు తాము ఎవరితరఫునను రౌండుటేబిలుసభకు పోవుచుండుటలేదనియు యింతకుముందే తెల్పియున్నందున పురుషోత్తమదాసుగారి సొంతవిషయములగూర్చి చర్చించుట యుక్తముగాదని సభలో ఒకరాక్షేపించిరి. దీనిపై అధ్యక్షులు యభిప్రాయమును తెల్పుమని కోరిరి. [illegible] యీసూచనకు యనుకూలమని [illegible]

మూడుగంటలు సమావేశము [illegible] ప్రయత్నములు సలుపబడెను. తుదకు ౧౦ వతేదీనాడు మొదట [illegible] సాధించిన తీర్మానము వోటింగుపబడెను. ప్రతికూలురు ౧౧ మందియు అనుకూలురు ౧౨ మందియు అయిరి.

మొదటితీర్మానమునకు ప్రతికూలురగు మైస్త్రీగారు పురుషోత్తమదాసుగారు తాము వణిక్సంఘముల ప్రతినిధిగా రౌండుటేబిలుసభకు వెళ్లుటలేదని చెప్పినందున రౌండుటేబిలు సభలో వాణిజ్యవిషయములను తెల్పువారు లేకపోయినారు గనుక ఇండియను మర్చెంట్సు చేంబరువారు తమతో ఒకప్రతినిధిని కోర్చుకొనుటకై ప్రభుత్వమువారు కోరవలయునని ఒకతీర్మానము నుపపాదించెను. దీనికి వోట్లు తీసికొనగా తీర్మానము ఓడిపోయెను. ఎట్లైనను మొత్తముమీద భారతీయ వణిక్సంఘముగాని పురుషోత్తమదాసుగారు వణిక్సంఘములో చేరియు రౌండుటేబిలుకు పోవుట కిష్టపడుటలేదు.

ప్రకటన

జీడికల్లుజాతర వస్తుప్రదర్శనము

దైవానుగ్రహము వలన ఈ సంవత్సరము అన్ని జిల్లాలయందలి వాతావరణస్థితి చక్కగానుండెను. [illegible] యేవిధమగు రోగబాధలు లేవు. ఇందువలన జీడికల్లు జాతరా ఈ సంవత్సరమున తేది [illegible] వరకు సాగించబడుటకు ఏర్పాటు చేయనైనది. ఈ సంవత్సరము మిక్కిలి రమ్యముగా జరుపబడును. వర్తకులకు ఈ సమయములో తమ వస్తువుల విక్రయములకై మంచి అవకాశము దొఱకును. జాతరా సందర్భమున దైనందిని (నుమాయష్) వస్తుప్రదర్శనముకూడా ప్రారంభించబడును. నిజాంరాష్ట్రపు చేతిపనిముట్లు, పశువులు, మొదలైన వాటికి అర్హతనుబట్టి ఇనాములు యిప్పించబడును. కావున వర్తకులు మొదలగు ఉత్సాహవంతులగు పనివారు ఈ మంచి సమయమును వ్యర్థము చేయక తమ తమ వస్తువులచేర్చి ప్రదర్శనశాలను అలంకరింతురని నమ్మబడుచున్నది. ప్రదర్శనములోవస్తుసముదాయములను ప్రవేశపెట్టువారు కొన్నిదినములకు మొదట మాకు తెలిపిన యెడల [illegible] యొక్క విధమగు సౌకర్యములు కాపాడుటకు ప్రయత్నము చేయబడును.

తహశీల్ జనగాం, [illegible]) [illegible]
తే [illegible]) [illegible] తహశీల్దారు

సెలెక్టు కమిటీ తంతు
ఆర్డినెన్సు బిల్లు

ఇండియా ప్రభుత్వమువారు ఇంతవరకు శాసనోల్లంఘనమును అణచుటకు గావించబడిన ఆర్డినెన్సుల వ్యవధి వాటివాటి నియమిత కాలమును ఈ నెలలో గడచిపోయిన తరువాత వాటినే ఆర్డినెన్సులుగా నుంచుట ఇండియా రాజ్యాంగశాసనమునకు విరుద్ధము కనుక, శాసనోల్లంఘన మింకను సాగుచున్నందున ఆర్డినెన్సుల ప్రభుత్వమునకిచ్చు అధికారము అవసరములని వారు తలచుటచేతను, ఒకశాసనముగా జేయ దలచి, అందుకై ఒకబిల్లు తయారుచేసిరి. ఆబిల్లు లెజిస్లేటివు అసెంబ్లీలో మొదటసారి చర్చింపబడినపుడు ఎక్కువ మంది సభ్యులు సెలెక్టుకమిటీ విచారణకు పంపవలెననుటచే దానిని విచారించుటకు సెలెక్టుకమిటీ నియామకమైనది.

ఈకమిటీలో ఐదుగురు ప్రజాప్రతినిధులును, ౭ మంది ప్రభుత్వసభ్యులును. ప్రభుత్వ హోంమెంబరు సభ యొక్క అధ్యక్షుడుగ నుండెను. అక్టోబరు ౨౬వ తేదీ నుండి సెలెక్టు కమిటీయందు ప్రజాప్రతినిధులను ప్రభుత్వ సభ్యులను వినా మరి ప్రారంభించుచున్నారు. అక్టోబరు ౨౧వ తేదీనాడు జాతీయ పక్షమునకు చెందినవారు పక్షమునకు చేరిన ప్రాంత, మిశ్ర, అనుయాయులు కమిటీనుండి వెడలిపోయిరి. వీరు తర్వాత గావించిన ప్రకటన నారసింహ వారిని తెల్పుచున్నది. సెలెక్టుకమిటీ కార్యక్రమము కాదని వచ్చుచేరు. వారందరియు వేరేట్లున్నారు.

సాధారణముగా ప్రజాప్రతినిధులందరును ఒక తీరునను ప్రభుత్వసభ్యులందరు ఒకతీరునను సమ్మతిని తెలుపుచుండిరి. ఇరుగడల సమయముగా నిర్ణయము చేయ్యకుండు చిక్కు ఏర్పడినపుడెంత యు అధ్యక్షుడు తన కాస్టింగు ఓటును ప్రభుత్వమునకనుకూలముగానిచ్చి ప్రభుత్వమునకే గెల్పు నిచ్చుచుండెను.

౨౭వ తేదీనాడు సభ మరియు నిన్నటిపుడు ౧౭ వ తేదీనాడు జరుగుదానిపై సభ జరుగునని అధ్యక్షుడు ప్రకటించెను. ఆనాడు మధ్యాహ్నము సభకు ప్రభుత్వ సభ్యులలో వారెవరు రావలసినదని తెలిపికొని, అధ్యక్షుడు మధ్యాహ్నసభ జరుగదనెను.

౨౮వ తేదీనాడు సభయందు బిల్లులో ఒక భాగమును గురించి చర్చజరిగినప్పుడు దానిని పూర్తిగా తీసివేయవలెనను విషయముపై ఓట్లను తీసికొనవలెనని ప్రజాప్రతినిధి పక్షమువారిలో కొందరు అభ్యంతరము చేసిరి. అయినను అధ్యక్షుడు ప్రభుత్వపు సభ్యులలో ఒకరికి ఓటునివ్వక కమిటీ కాలయాపన చేసెను. అనుకూలమైన సభ్యుడు వచ్చిన తరువాత వోటు గ్రహించెను. అధ్యక్షుని కాస్టింగు వోటుతో ప్రభుత్వము నెగ్గెను.

కాంగ్రెసు సంస్థలపై నిషేధించబడిన బిల్లులోని భాగమును సవరణచేయుటకు కమిటీనుండి వెడలిపోయినవారిలో కొందరు యత్నించిరి. అధ్యక్షుడు కాంగ్రెసు సంస్థలను విడదీసి వేయుటకు కొరతనము గాంధీ బూర్జువా కొత్త ఈ సవరణకు సమ్మతించిరి.

౩౧వ తేదీనాడు సవరణను గూర్చి ఆలోచింపవలెనని అధ్యక్షుడు చెప్పినందున ఉలోగా సమాధానమునకై ప్రభుత్వసభ్యుడను ఆంగ్లేయోద్యోగులను యావచ్చి ప్రజాప్రతినిధులు కిష్టమగు నొక సవరణను సమర్పించిరి. అయినను దీనిపై అధ్యక్షుడు ఓట్లు పుచ్చుకొనుటకు నిరాకరించెను. ఎవరైనను కల్లవనగా ఆంగ్ల వారియొక్క ఓటుతోగూడ ప్రజాప్రతినిధులకు ఓట్లగును. ప్రభుత్వము వారికి అన్యాయముగ ఓటు లేకనుపోవుటచే యుగును.

ఈపైవిషయము అన్నియు సెలెక్టు కమిటీలో జరిగినది. యిదంతయు సరిగానలేని పైచెప్పిన నలుగురును కమిటీనుండి వెడలిపోయిరి.

ప్రభుత్వోద్యోగులు తెలిపిన విషయములు

ప్రజాప్రతినిధులలో యెవరైనను ప్రత్యేకముగా వోటు వేయుచున్నందున అన్యాయమును కోరతనమునకు అనుకూలముగా వోటుకేసిన వారలుగాని వోరిరి అనుకొనుట నెగ్గజాలరు.

యావిమానుభానుగారు మొదలు నెల్లవలసిన్చినవో జాన హోము మెంబరును గూడ యుండెను. నుండుటవలన నాడు మధ్యాహ్నము సభ జరుగలేదు. ఆనాడు ప్రజాప్రతినిధు లెవ రును అక్షేపించియుండలేదు.

౨౮వ తేదీనాడు దీనిని గురించియున్నదని ప్రభుత్వ సభ్యులలో నిద్దరు చెప్పిరి. అందువలన ఆనాడు కూడ సభ జరుగలేదు. దీపావళి సెలవు మొదలైనారు.

౩౧వ తేదీనాడు చర్చ మొదలైనను మరొక నియమిత సభ్యుడు వచ్చెను. ఇది చాల ముఖ్యమైన సవరణ గాన అందరు నొక్కలము యుక్తిపోవుచున్నా మెందుకనుటకు యుండెను. కావున దినమున్నట్లు కమిటీలో ఓటును తీసికొనుట మాటలాడవలెనని అధ్యక్షుడు తెల్పెను. అని ప్రభుత్వమువారు చెప్పిరి.

పెరంబూరు రైల్వే వర్కుషాపులో సమ్మె

యం. యస్. యం. రైల్వే ఏజంటు రైల్వే ఉద్యోగుల సంఘాధ్యక్షుడు వి. వి. గిరిగారు మరికొంద రు అక్టోబరు ౨౧ వ తేదీ నా గిరిగారు క్యాంపునుండి వచ్చి ఏజంటుతో మాట్లాడెను. సుమారు ౧ ౧/౨ గంటలకాలము చర్చ జరిగెను. దర్యాప్తుంతరము గిరిగారు ఏజంటు గారికి ప్రాతినిధ్యముతో అనేక విషయములయందు శ్రేయోభిలాషులు శాసనము ననుసరించి యేర్పరుపబడు సమాధానసంఘ నిర్ణయము నవనే ఒకషరతునకు యిష్టపడిన గాని, యూనియను వారు ఒప్పుకొనరనియు యూనియను యొక్క బాధ్యతయంతయు సంఘాలపైననే యున్నదనియు చెప్పిరి.

ఏజంటు గారు ఇందుకు అంగీకరించక అట్లు కాదని ప్రకటన గావించిరి.

„పెరంబూరులో సిమారతేము. పెరంబూరు యంత్ర సంబంధమగు కర్మాగారములయందు తనికీలు పెద్దయుద్యో గులతోపాటు ౯౬౫ మందిపనివాండ్రు పనిచేయుచున్నారు. ఈ సంఖ్య పెరిగి నాటిదానిమీద కొంతమేలు. లోకో కర్మాగార ములయందున బండ్ల కర్మాగారములయందును గుమాస్తాలు పనిచేయుట లేదు. యీ రైల్వే యితరప్రదేశములయందు పరిస్థితి ఉగ్రము లేకుండా ఉన్నది. (అ. ప్రె.)

బరోడా సంస్థానము అస్పృశ్యతను విడనాడినది

అహమ్మదాబాదు. నవంబరు ౧:—

బరోడా సంస్థానము వారు సంస్థానము యొక్క దేవాలయములలోనికి అన్ని వర్ణముల హిందువులకును ప్రవేశముగలదని ప్రకటించినట్లు బరోడా వార్తలవలన తెలియుచున్నది. (అ. ప్రె.)

చెన్నపురికార్పోరేషనుసభ

అక్టోబరు ౨౭ వ తేది సాయంత్రము చెన్నపురికార్పోరేషనుసభ టి. యస్. రామస్వామయ్యరుగారి యధ్యక్షతను సమావేశమై కార్పొరేషను పరిపాలనకు సంబంధించిన పెక్కు విషయములను పరిష్కరించెను.

అనేక విషయములపై చర్చ జరిగినతరువాత సభవారు, అన్నియును సిద్ధించిన వినాయకుని దేవాలయము నాటుకొని యుండు రెండుప్రదేశములను పై దేవాలయధర్మకర్తల కొరకుగుటకై ప్రభుత్వమువారి కిచ్చివేయుట కంగీకరించిరి. ఇట్లు కార్పొరేషనువారు ఆప్రదేశములను వదలుకొనుటవలన అచ్చట ప్రహరీగోడను ఒక స్వామియు యివ్వవలచుకొనిన ద్రవ్యసాహాయ్యము లభించుటయేగాక ఆప్రదేశములయందు జనులుచేయు రొంతపనులవలన జేసిన ఘర్షణములకు వచ్చువారి యిబ్బందులుగూడ ప్రహరీగోడవలన యేర్పడి తొలగును.

వేపేరియందు సెయింటు మేరీ రోడ్డువంటి ౧౦ ౮ ఎకరముల భూమిమీదరోడ్డును మూసివేసి అభూమిని ప్రభుత్వము వారికి సైన్యకాలోద్యోగుల గృహములను నిర్మించుటకుగాను వదలివేయవలెనను విషయము చర్చకు వచ్చినపుడు చిక్కులై నట్టిగారు అభూమిపై కార్పొరేషనువారే స్వతముకట్టించిన జనరలు ఆసుపత్రికి వచ్చురోగులకుగూడ చాల ఉపయోగించునని సూచించిరి. తుదకీ సూచన అంగీకరింపబడెను.

ప్రాథమికవిద్యాశాఖ పెద్దలను గురించి తనిఖీవారు సమర్పించిన నివేదికను దానిపై ఆర్థికస్థాయి సంఘమువారు గావించిన వివర్ణలను ఈవిషయమును విద్యాస్థాయి సంఘము వారు పరిశీలించి నివేదించినతరువాత చర్చించుటకు సభవారు తీర్మానించిరి.

మెక్నికలురోడ్డు, హారింగుటనురోడ్డు, గొంగురెడ్డిరోడ్డు, యస్. ఆర్. జంక్షనులో, తిరువత్తియూరు రైలుమార్గముపైగా వంతెనలనిర్మాణవిషయమున ప్రభుత్వమువారితోను రైల్వేఅధికారులతోను ఈ పనులకు ఒక ఉపసంఘమును నియమించుటకు తీర్మానింపబడెను.

సంవత్సరమునకు ౧౯౭ రోజులుమాత్రమే కార్పొరేషను పాఠశాలలు ప్రస్తుతము పనిచేయుచున్నవి. ప్రభుత్వ నిబంధనలప్రకారము ౧౮౦ రోజులు చాలినను ప్రాథమిక పాఠశాలలయందలి శిక్షణాశాస్త్రమును వృద్ధిపరచుటకుగాను, పాఠశాలలు పనిచేయురోజులసంఖ్యను ౨౦౦ లకు హెచ్చింపవలసినదని ప్రభుత్వమువారు సూచించిరి వారమునకు ౫ రోజులుమాత్రమే పాఠశాలలు పనిచేయవలయును. ఇందుకుగాను వేసంగిసెలవులుగాక మరియే సెలవులలోనైనను మూడు రోజులు తగ్గింపవలెననియు, ప్రస్తుతము సంవత్సరమునకు ౧౯౧ రోజులు మాత్రమే పనిచేయుచున్న కార్పొరేషను మహమ్మదీయ పాఠశాలలయందుగూడ అసంఖ్యను శుక్రవారముల సెలవులను సంగముగ తగ్గించి ౨౦౦ లకు హెచ్చింపవలెననియు విద్యాస్థాయిసంఘమువారు సిఫారసుచేసిరి ఆసిఫారసు సభవారంగీకరించిరి.

కొచ్చిన్‌హార్బరు కాన్ఫరెన్సు

మద్రాసుప్రభుత్వము, తిరువాన్కూరు, కొచ్చిన్ దర్బారుల ప్రతినిధులు అక్టోబరు ౧౭ వ తేదినాటి సాయంత్రము కాన్ఫరెన్సుజరిపిరి. హార్బరులనగు, సివిలు క్రిమినలు పరిపాలన విధానమును ఎవరు జరుపవలెనను అంశమును చర్చించిరి.

కొచ్చిను దర్బారువారు తమరాజ్యములోనున్న నేల భాగమునకుగాని తమహక్కులను వదలుకొనుట కిష్టపడ లేదు.

ఒకే హార్బరులో రెండుశాసనములను ఒక్కప్రభుత్వమువారి చేతనే చేయించుచుండుట సమంజసముగ యుండదని సర్వప్రతినిధులును అంగీకరించవలెనని యనుస్మరింపబడెను. రెండుపక్షముల ప్రతినిధులు తమతమయభిప్రాయములను స్పష్టము తెల్పిరి. ఒకరుచెప్పినది రెండవవారికి నచ్చకుండుటవలన సర్వపక్షసమ్మతమగు సమాధానము కుదురలేదు.

ఈ విషయమును గురించియే యిదివరలో పెక్కు కాన్ఫరెన్సులు జరిగియుండెను. ఫలము మాత్రము లేకుండెను.

ఇంగ్లండు పరిస్థితులు

ఇనుము, ఉక్కు సామానులపై యిదివరలో నూటికి ౩౩ ౧/౩ వంతున విధింపబడిన దిగుమతిపన్ను యింకొక రెండుసంవత్సరములవరకు మార్పుచేయరాదని గావింపబడిన యేర్పాటును సలహాల నొసగు సంఘమువారుకూడ ఆమోదించిరి. కడచిన మూడునెలలోను దిగుమతులు సుమారు నూటికి ౨౫ వంతున తగ్గినవియు, అయినను విదేశములపోటీ యింక ను తగ్గినట్లు కనపించవనియు తెలియుచున్నది.

స్థానికవార్తలు

మ. ఘ. వ. నిజాము గారి

జన్మదినోత్సవము

సేనల యొక్కయు పోలీసుల యొక్కయు ఆడంబరము

గతసోమవారము, అక్టోబరు ౩౧ వ తేదినాడు మ. ఘ. వ. నిజాముగారి జన్మదినోత్సవము జరిగెను. ఫతేమైదానమందు ఉదయము ౭ గంటలనుండి వేలకొలది జనులు కూడిరి. ౯-౧౫ గంటలనుండి రాజకుటుంబమువారు రాసాగిరి. సరిగా ౯-౩౦ గంటలకు ప్రభువుగారు ప్రార్థనను ముగించి ఉత్సాహధ్వనులు చెలరేగ మైదానమును ప్రవేశించిరి. అంతట ౨౧ ఫిరంగులు కాల్చబడెను. సేనల డంబరము ప్రదర్శింపబడెను. [illegible] బ్రిగేడియరు గారు సేనలతరఫున ప్రభువుగారి యాయుష్యాభివృద్ధులను కోరుచు ప్రార్థనసలిపిరి. ప్రభువుగారు [illegible] కి మెచ్చుకొనిరి. ౧౧-౨౦ గంటలకు ప్రభువు మైదానము వదలిరి.

[illegible] గంటలకే పెటల్ బూర్జు వద్ద నగరపు పోలీసువారి యుత్సవము జరిగెను. మహారాజా కిషన్ ప్రసాదు బహదూరు గారును ఇతరవుద్యోగులును వచ్చియుండిరి. ౭-౩౦ గంటలకు పోలీసువారు సల్యూటు నిచ్చిరి. తరువాత పోలీసుల వివిధభాగములు క్రమము ననుసరించి తమసంబరము ప్రదర్శించిరి. వారి ని నడపిన అమీరుసుల్తాను గారు మహారాజా బహాదూరు గారికి సెల్యూటునిచ్చిరి. మహారాజా గారు ప్రభువరేణ్యుల యాయురారోగ్యముల నిమ్మని భగవంతుని ప్రార్థించెను.

మ. ఘ. వ. ప్రభువుగారికి హైదరాబాదు వాణిజ్య లీగువారి స్వాగతము

హైదరాబాదు వాణిజ్య లీగునకు ప్రెసిడెంటు అగు సర్ యమ్. నాయక్ గారు మ. ఘ. వ. నిజాము గారికి యీక్రింది స్వాగతము నర్పించినారు.

„మహా ఘనతవహించిన మీ జన్మదినోత్సవ సందర్భమున హైదరాబాదు వాణిజ్యలీగువారు తమ రాజభక్తిని ప్రకటించుచు, ఇటువంటి యుత్సవమును ఇంకను అనేక ములు గావలెనని యభిలషించుచున్నారు. దర్బారులోని యితర ఉత్సవసమయములందును రాష్ట్రమునందు తయారుచేసిన వస్త్రముల నే ధరింప నాజ్ఞాపించుచు ముబారకు ఫర్మానును యిచ్చుటకు వినయముతో ప్రార్థించుచున్నాము. రాష్ట్ర పరిశ్రమల ప్రోత్సాహనమునకు బిరుదనిచ్చినందుకు కృతజ్ఞులము."

ఆంధ్రసోదరీ సమాజము

దీపావళీ సమావేశము

౩౧-౧౦-౧౯౩౦ సోమవారము నాడు శ్రీకృష్ణ దేవరాయ ఆంధ్రభాషా నిలయమందిరమున ఆంధ్రసోదరీసమాజము పక్షమున స్త్రీల సమావేశము జరిగినది. నిలయ భవనమంతయు పతాకములతో చక్కగా నలంకరింపబడియె. ఆదిరాజు అమ్మన్న యను బాలిక ప్రప్రథమున ఆంధ్రులకు ప్రసాదించు పద్యములను చదివెను. [illegible] సుచిలత యను విద్యార్థినులు భారతమాతస్తోత్రము చేసిరి. ఇంది రాదేవియను విద్యార్థిని ప్రార్థనపద్యము చదివెను. బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు విద్యా విషయికమైన సంవాదమును పాటగా పాడిరి. ప్రహ్లాదనాటకము, వృద్ధ వివాహ ప్రహసనము విద్యార్థినులచే ప్రదర్శింపబడెను. ప్రతిదినము సుమారు రెండువందలమంది ప్రేక్షకురాండ్రు దయచేసియుండిరి, ఉన్నత పాఠశాల సహాయార్థము ప్రేక్షకురాండ్ర వలన సుమారు రూ ౭౦ దానపూర్వకముగా వసూలాయినవి. శ్రీశ్రీశ్రీ శేరవోలు రాణీగారు దయచేసిన ౧౦ రూపాయలవిరాళము మొత్తములో చేరియున్నది. విద్యార్థినులు తమతమపాత్రలను సముచితముగా నిర్వహించిరి, హిరణ్యకశ్యపు నిరాజరవి, ప్రహ్లాదుని శక్తిరసము, నారదుని గానామృతము, చండామర్కుల నటనాకౌశలము సులోచన ముద్దుల జోల పాటలు ఎన్నదగినవై యుండెను. ప్రహసనములోని పురోహితుని, వియ్యంకుని వియ్యంపురాలి హావభావ విశేషంబులు హాస్యరసప్రధానంబై యొప్పారెను, మొదటిదినమున మంగళగీతముల పాడినపిమ్మట శ్రీమతి కనకవల్లి అమ్మాళ్ గారు సమాజము పక్షమున కృతజ్ఞతా వందనములను సమర్పించిరి. రెండవ దినమున సమాజాధ్యక్షురాలగు శ్రీమతి కోవా లక్ష్మీ నీతాయమ్మ గారిచే విద్యార్థినులకు పసుపుకుంకుమ భరణీలును, పుస్తకములును బహుమానముగా నివ్వబడియె, వీనిలో రెండు బహుమానములు కీ. శే. సుగుణా బాయిగారి స్మారకముగా వారి తల్లిగారగు శ్రీమతి వరలక్ష్మమ్మగారిచే దయచేయబడెను. తరువాత శ్రీమతి మాడపాటి మాణిక్యమ్మగారు అధ్యక్షురాలికిని, ప్రేక్షకురాండ్రకును, శ్రీశ్రీశ్రీ శేరవోలు రాణీగారికిని, సభా సమావేశమునకు తోడ్పడిన సోదరీసోదరమణులకును నిలయభవన మొసంగిన కార్యదర్శిగారికిని పరిపరివిధముల కృతజ్ఞతను సూచించిరి. పుష్ప ఫల తాంబూలాది సన్మానములతో సభ ముగిసెను.

(ఒక ప్రేక్షకురాలు)

ప్రత్యేక దైనిక ప్లేగు నివేదిక

[illegible] నుచ్చియున్న సంఖ్యలు ప్లేగు ప్రారంభమైనది మొదలుకొని నగరము నందు [illegible] గాక వచ్చినవి. [illegible] రెసిడెన్సి పర్యాయి క్యాంపులు వీటిలో అనేకాల ఆరోగ్యాధికారులతో ఆవశ్యమగు ౨౪ గంటలలో ప్లేగునకు గురియైనవారియొక్కయు ప్లేగువల్ల చచ్చినవారి యొక్కయు మొత్తములను తెలియజేయును.

తేది	తగిలినది	చచ్చినది
౩౦-౧౦-౧౯౩౦	౧౪౦	౯౯
౩౧-౧౦-౧౯౩౦	౧౪౭	౧౦౯
౧-౧౧-౧౯౩౦	౧౫౫	౧౧౫
౨-౧౧-౧౯౩౦	౧౫౯	౧౨౯
౩-౧౧-౧౯౩౦	౧౫౯	౧౧౧
౪-౧౧-౧౯౩౦	౧౬౨	౧౧౨

[illegible] ఉన్నత పాఠశాల విరాళములు

శ్రీయుత పి. నారసింహా రెడ్డి (ఇంజనీరింగు గారు)	౧౫
,, [illegible] రెడ్డి (హెడ్ మాస్టరు) గారు	౧
మొత్తము	౧౬

పై మొత్తమునకు కృతజ్ఞతా వందనములతో నంగీకరించితిమి.

సు. ప్రతాపరెడ్డి
మా. హనుమంతరావు
కేంద్రసంఘ కార్యదర్శులు

బాలికల ఉన్నత పాఠశాల రెజిమెంటుబజారు

ఇటీవల శ్రీమతి సుశీలాదేవి గారు ఈపాఠశాలను వచ్చి చూచిరి. శ్రీ సుశీలాదేవి గారు మహబూబునగరము జిల్లా షహిరాబాదులో నివసించు శౌకబిరుదుషీమణి, వీరు గొప్పవంశమునకు చెందినవారు. శ్రీ రాజాబహద్దరు వెంకటరామారెడ్డి ఓ. బి. ఇ. కొత్వాలు గారి బంధుజాలములోనివారు. శ్రీమతి దేవిగారు స్త్రీవిద్యాభివృద్ధికై జరుగుచున్న కృషిని మెచ్చుకొని దీనికొరకు ద్రవ్యసహాయమునకై యత్నింపవాగ్దానమొసగిరి.

విరాళము

బొక్లపల్లి గ్రామము [illegible] ఉన్నవ వెంకట రామయ్యగారికి, ఆంధ్రగ్రంథికీగారు [illegible] పాఠశాల మొత్తము లను దయచేసిరి. వీనిని వాదనలు [illegible] నందుకొనుచున్నాము.

శ్రీయుత రావి పాపిరెడ్డి గారు	౧౫-౦-౦
,, సాంబకోటు వర్నోజ్ గారు	౫-౦-౦
,, శేషయ్య గారు	౫-౦-౦
,, సాంబకోటు అప్పన్నలో గారు	౨-౦-౦
సాంబకోటు రామచంద్ర [illegible]	౨-౦-౦
,, రావినర్సయ్య గారు	౨-౦-౦
,, పంతంగి వెంకయ్య గారు	౧-౦-౦
తియ్యగూరి గిర్దావరు గారు	౨-౦-౦
మొత్తము	౩౪-౦-౦

సు. ప్రతాపరెడ్డి
మా. హనుమంతరావు
కార్యదర్శులు

కీర్తిశేషులైన సరాలీ ఇమాము గారి ప్రశంస

నవంబరు ౨౦ వ తేదినాడు హైకోర్టులో మధ్యాహ్నము ౨ గంటలకు మొదటిబెంచి జడ్జిలయెదుట కీర్తిశేషులైన సరాలీ యిమాము గారి ప్రశంస జరిగెను. అందరు ప్లీడర్లును అడ్వొకేట్లును వచ్చియుండిరి. గౌరవ [illegible] నాయకుగారు న్యాయమూర్తులతరఫున కీర్తిశేషులు ఇమాముగారిని మిక్కిలి ప్రశంసచేసిరి. తన కాలమున న్యాయవాదులతో ఇమాము గారు ఎంతో చక్కగ పని చేసియుండిరి, ఇంకను ప్రభుత్వమునందు లామెంబరుగా నుండిరనియు, ఇంతేగాక జాతీయ వాదులలో మహమ్మదీయులలో ప్రసిద్ధులై దేశసేవయొనర్చిరనియు, వారు యీలోకమును వదలుటచే అచలు యెంతో నష్టము కలిగెననియు నాయకుగారు వచించిరి.

తర్వాత అరవముదు అయ్యంగారును ప్రధాన న్యాయాధిపతియగు మీరాయూర్దంగు గారును ప్రశంసించిరి. ౨ గంటలతరువాత నగరమందలి కొన్ని కోర్టులు ఇమాముగారియెడల గౌరవమును తెల్పుటకై మూయబడెను.

బొబ్బిలిరాజా ప్రధానమంత్రియగుట

మదరాసు, నవంబరు ౪:—

మదరాసుగవర్నరు యీదినము ౧౧-౩౦ గంటలకు సెక్రిటేరియటు భవనములో కార్యనిర్వాహకవర్గ సభను జరిపినారు. బొబ్బిలిరాజాగారిని పిలిచి మంత్రివర్గమును నియమింపుడని గవర్నరుగారు పలికినట్లుల అంతరంగిక కార్యదర్శిగారు తెల్పిరి. నామంత్రములోగా రాజాగారు పేర్లను సూచించెదరు.

గోలకొండ పత్రిక
అంగీరస నామ సం॥ కార్తీక శు॥ ౯
శనివారము

మ॥ ఘ॥ వ॥ నిజాముగారి జన్మ దినోత్సవము

గత సోమవారమునాడు హైదరాబాదునందు మ॥ ఘ॥ వ॥ నిజాముగారి రజత జన్మదినోత్సవము అతి వైభవముతో జరుపబడెను. ఈ సందర్భమున ప్రభువుగారి సైన్య యూథంబరమును పరీక్షించి ప్రభువుగారి జన్మదిన సన్మానము చేసికొనుటకై వేలకొలది ప్రజలు ఉదయము పది గంటలకు ఫతేమైదానమునకు వచ్చి గుమిగూడిరి. హైటల్ బూర్జ్ వద్ద పోలీసు ఉద్యోగులు ప్రభువుగారి జన్మదినోత్సవమును సల్పిరి. హైదరాబాదునందు జరుపబడిన యుత్సవములలో ఒక కంట్రాక్టరు తన భక్తితో వెలువరించెను.

ఈ యుత్సవములకు మన ప్రభువరేణ్యులుగారు అనేక విధముల అర్హులై యున్నారు. వీరి జ్ఞానము, విశాల స్వాతంత్ర్యము, ప్రజల గౌరవమును అత్యంతముగా ఆకర్షించుచున్న విషయము ఎల్లరకు తెలిసినదే. రాజ్యము యొక్క శ్రేయస్సు వృద్ధి పొందుటకు వీరు అనేక కార్యక్రమములను తెలియజేసిరి. మన రాజ్యమునందు వ్యవసాయము పరిశ్రమలు అభివృద్ధి యగుటకు వీరు సమస్తలను యిచ్చి దేశములనుండియు, రాష్ట్రముల నుండియు రప్పించినారు. పరిశ్రమల విషయములో వారి ప్రోత్సాహము చెప్పదగిన ప్రయత్నములు ప్రశంసనీయములని యొప్పుకొనవలెను. వ్యవసాయ విషయములో కూడ క్రమ క్రమాభివృద్ధి గల్గునని నమ్ముటకు అవకాశమున్నది.

ఈ జన్మదిన సందర్భమున హైదరాబాదు వస్తువులను కొనవలెనని ప్రచారము చేయుట కేర్పరుపబడిన సంఘముయొక్క కార్యదర్శిగారు మన రాష్ట్రమున తయారు చేయబడిన వస్తువులను అమ్మి తన రాజభక్తిని వెల్లడించిరి. మన ప్రభువుగారికి నిజమైన గౌరవము చూపదలచినవారు ఇది మొదలుకొని మొదట మనరాష్ట్ర వస్తువులనే కొనుటకు తీర్మానించుకొని ప్రభువుగారికి ప్రియమగు స్వరాష్ట్ర పరిశ్రమాభివృద్ధికి తోడ్పడుట ధర్మముగును. ఇంతియగాక ప్రభుత్వ వ్యవసాయ శాఖవారు నిరూపించు అభివృద్ధి మార్గములకు ఆదరణచే తోడ్పడి నష్టదాయకములగు పూర్వాచారములను విడనాడి మన ప్రభువుగారి రాజ్యమునకు ఇతోధికమగు శ్రేయస్సు కూర్చుటకు ప్రజలు యత్నింప వలయును.

రాజ్య యంత్రములయందు కూడ ప్రజాను రాగ మూలములు పంపవలెను. పూరాతనోక్తిని గ్రహించి ప్రభువుల ధన ప్రాణ సంరక్షణాదులు అనుభవజ్ఞులను నేర్పరులగు వారిచే దేశమందలి వివిధ సంఘములయొక్క అవసరములను దృష్టియం దుంచుకొని నిర్మించిన శాసనముల ద్వారా జరిగినట్లు యొండొక మార్గముచేత నేని చేతను జరుగ నేరదు. కావున మహాఘనత వహించిన ప్రభువువారి ఉద్యోగులు ప్రజా పరిపాలనా దృష్టితో శాసనముల నిర్మించుటకై యొక సంఘమేర్పరచినాము” అని సెలవియుండిన శ్రీనిజాము ప్రభువుగారి రజత జన్మదినోత్సవమున మా సంతోషమును దెల్పుచు, వారి ఆయురారోగ్యములకును రాజ్య శ్రేయస్సునకును భగవంతుని ప్రార్థించుచున్నాము.

ఖమ్మం సాల్గిరా

ప్రభుత్వోద్యోగులచే జరుపబడిన సభానుంటు ఎముస శ్రీ నిజాము ప్రభువుగారిపై చదువబడిన పంచరత్నములు.

సీ. ఎవని సుప్తమింపని భువనాధిపతి యాంగ్ల
చక్రవర్తికి మేటి చనవు హితుడు
భరతఖండ స్వదేశ ప్రథమ భూభాగమా
దక్కను రాష్ట్ర ప్రధాన ప్రభువు
కృష్ణ గోదావరీ విఖ్యాత తీరస్థ వరి
పాలము నల్పు ప్రభు వరుండు
ఆంధ్ర కర్నాట మహారాష్ట్ర ప్రాంతముగ
నగు హైదరాబాదు పాలకుండు
గీ. దేవ దేవుండు మా సంశ్రిత దేశహితుడు
అట్టి యుస్మానలీ బాదుషాహ దీర్ఘ
కాయు రారోగ్య సంపద లందవలెను
దైవ మీయుగ ప్రార్థింతు తనివి దీర
సీ. మతముచే మహమ్మదుకు హితప్రియుండై యన్ని
పర్వ మతములయందు సముడు ప్రభువు
హైందవ క్రైస్తవ పారసీ కులముల
రాష్ట్ర ప్రజలకు సగిన ప్రభువు
పక్షపాతము లేక ప్రజల నెల్లర నొక్క
భక్తిగా పాలించు ప్రజల ప్రభువు
ఆర్తుల నర్థుల నాదిమాంధ్రుల కష్ట
నివారణముల బాపు శ్రేష్ఠ ప్రభువు
గీ. అట్టి మీరు ఉస్మానలీ ప్రభువుగారి
పాలనంబిక వేయేండ్లు ప్రబలుగాక
చిరతరారోగ్య సంపద జెలగుగాక
దైవ సంకల్ప మభివృద్ధి దనరుగాక
సీ. తన దేశ భూమిపై తడబడ కురియుచు
వర్షంబు లా బోవు వానినీరు
ప్రవహింప నీయక పలు కొత్త కుంటల
గొప్ప తటాకముల్ గుమురు పరచి
వాడుకుండెడి నీటి ప్రాజెక్టు గట్టించి
ప్రజల కరువు నీరు భద్ర పరచి
క్షామ బాధల బాపి గ్రామవాసుల క్షేమ
మరయుచు వసతుల మాకు పరచె
గీ. జగతి మీరు ఉస్మాను ప్రభువు కీర్తి
రవిని జివితితో జూపించు కలిని గాక
నూతనంబుల జాలైన ఖ్యాతి నాకు
ద్రోవ మీయని కొరత నేదలతు మదిని.
సీ. శిలాబంధముల దేశభాషాభిమానంబు
ప్రభువుల బుట్టించెను శక్తి దెలుప
ఉస్మానియా కళాశాల మున్నతానిక విద్య
నాశన సిద్ధంబు ఖ్యాతి నెరపి
పరవతి సంఘముల్ ప్రవర్ధిల్లుటకు నగోరి
స్థిరనిరాధ్యతి గాను స్థితిని పరచి
వర్తక వ్యాపార వసతుల గల్పించి
మెట్టపాతకి మూన్పించినట్టి ప్రభువు
గీ. మీరు ఉస్మానలీఖాను మేర మీర
సకల కల్యాణ సంపద చక్రధరుడు
సామ్రాజ్యము నాచంద్ర తారకముగ
విశ్వ విఖ్యాతి నొసగుచు వెలయుగాత.
సీ. యవన రాజ్య స్థాపనాది కాలమునుండి
హైదరాబాదు పురాభివృద్ధి
దలపెట్టిరని తెప్పియున్నట్లు కృషి
నగరాభివృద్ధి నెన్నంగ దరమె
నీటి కొళాయిలు నేత్రోత్సవంబుగ
సందులు గొందులు సంచరింప
మెలక్ట్రిక్కు ప్రధరాత్రి వేళల నానంద
మొసగూర్చు నొవిహారముకు ప్రజకు
గీ. అట్టి యభివృద్ధి నైజాము రాష్ట్రమందు
మీరు ఉస్మానలీ ప్రభుగారి పాల
నంబు కమలాకరగాంచె నానందముహిను
ఆది నూతనయు వర్ణించ నట్టి వాడ.

ఇట్లు

గీ. గ్రామ పరిపాలనాధికారంబు గలిగి
ప్రభువు సంకీర్తనము సల్ప భక్తి మనుచు
వనము పంతంబు బుట్టి వన్నెగన్న
వెంకట నరసింహారాయ వినుత యశుడ.

గ్రంథ పరిచయము

పాంచరాత్రాగమ శాస్త్ర సర్వస్వము.
శ్రీపురుషోత్తమ సంహిత.

సంపాదకులు —
పా సీతారామానుజ చార్యులు
గొ విన శ్రీనివాసాచార్యులు

దొరకు స్థలము —
సంపాదకులు శ్రీరంగాచలము
పో గోదావరి.

వెల చందాదారులకు —
౨ రూ. చందాదారులకు
౩ రూ సాధారణ ప్రతి

ఇది ఆగమ గ్రంథమాలికలో ద్వితీయ గ్రంథము ఇదివరలో మొదటి గ్రంథమును గురించి మే మభిప్రాయ మిచ్చియుంటిమి.

ఇందు ముప్పదిమూడు అధ్యాయములున్నవి. మూలము సంస్కృత శ్లోకములు తెలుగులిపి సులభ గ్రాహ్యముగా ప్రతి పుటయందును వచ్చు విషయసూచన గావింపబడినది. ఈ గ్రంథమందు వాస్తువిద్యా దేవాలయ నిర్మాణము విగ్రహ ప్రతిష్ఠ తత్త్వాదికములు విపులముగా చర్చింపబడినవి. ఈ శాస్త్రమం దభిమానముగలవారికి చాల యుపయోగకరముగా నున్నది. జ్యోతిష మంత్ర శాస్త్రముల ప్రశంస యుగలదు. గ్రంథము మంచి బైండు మంచి అచ్చుకలదిగా నున్నది. సంపాదకులు ఇట్టి యుద్గ్రంథములు ముద్రించుటకు అందరును సాయపడుట భావ్యము.

పెరంబూరు నమ్మె అరకోణము నకు వ్యాపించుట

అరకోణము: నవంబరు ౯:—

యం. యస్. యం. రైల్వే ఉద్యోగుల కేంద్రసంఘము చేసిన తీర్మానము ననుసరించి ఇచ్చటి యింజనీరింగు షాపు పనివాండ్రు యీరోజు సమ్మెకట్టినారు. శ్రమికులకు అవసరములగు పనులను చేయువారలు కేంద్రసంఘ యనుమతి ననుసరించి సమ్మెలో చేరలేదు. పెరంబూరు సమ్మెలో నేమియు మార్పు లేదు. (అ. ప్ర.)

ఐర్లాండు బ్రిటనుల సంధి యత్నముల భంగము

పరస్పర వాదములు

ఐరిషు ప్రతినిధులు లండను కాన్ఫరెన్సులందు వాదించిన వాక్యములును, వాటిని నిరాకరించుచు బ్రిటిషు ప్రతినిధులు చేసిన వాదమున్ను ప్రకటనరూపమున వెలువడినవి.

ఇంను డివెలరాగారు కొన్ని దస్తావేజులు తమనునిర్బంధింపజాలవనుచున్నారు. ఇవి ఐరిషు పార్లమెంటు యొక్క ఆమోదనకై యెప్పుడును పంపబడియుండలేదు, మరియు వాటిపై నిజమైన ఐరిషు ప్రతినిధులు సంతకములు చేసియుండలేదు. పేరియోట్లున్నను. అవి తాత్కాలికములేకాని యిప్పటి ప్రభుత్వమును బంధింపజాలవు.

ఐరిషు భూవార్షిక మూలధనము బ్రిటిషువారు ప్రజలకలన నైకొన్న అప్పులో ఒకభాగమగుటచే వారు చెల్లింపవలసినదే. ఈ భూవార్షికములు ఒకప్రభుత్వము మరియొక ప్రభుత్వమునుండి పెచ్చు అప్పులవంటివి కావనియు, అవి ఒక రాజ్యమంచే చేయబడిన అప్పులవంటివిఅనియు బ్రిటిషువారు వాదించుట సరికాదు. ఏలయన వార్షికములను చెల్లింపవలసిన భూస్వామికిని మూలధన యజమానునికి ఏలాటి సంబంధము లేదు. భూస్వామి యభిప్రాయమును యీ విషయమున మొదట కనుగొననేలేదు. బ్రిటిషువారికిని ఐరిషువారికిని జరిగియుండిన సంధియందు ఐరిషువారు పింఛనులను ఎదలబడిన సేవలకు పరిహారమును చెల్లించునటుల యేర్పాటు చేయబడి యుండలేదు.

ఐరిషువారి సిరుగుబాటు సమయమున, వారి జాతీయాశయమునకు ప్రతికూలముగ వర్తించియుండినవారికిని, ఐర్లాండునందు రాజుగారు నియమించిన తలారులకు పింఛనుల నియమము చేయుట అన్యాయము. శాఖించవలెను; కట్టడములు మొదలగువాని ఖర్చులు, వార్షికములు మొదలగు మొత్తములు బ్రిటిషువారు పడ్డెక్కువచెల్లించిన భూమిని అప్పులో చేయుటగాక ఐరిషువారు చెల్లింపవలసిన బాకీలో చేరును. ఇది డివెలరాగారు గావించిన బ్రిటిషువారి వాదము.

తరువాత ఐరిషువారికే యింకా బ్రిటిషువారి వలన రావలసియుండునని డివెలరాగారు కొన్ని మొత్తములను చెప్పుచున్నారు.

౧. ఐర్లాండు బ్రిటనుతో చేర్చబడిన నాటినుండియు ఐర్లాండులో విధించిన యెక్కువ పన్నులకు పరిహారమీయవలయును.

౨. బ్రిటిషు సంయుక్త రాజ్యముతో సంధిగావించు కొనుటకు పూర్వము ఉండిన ఆస్తిలో భాగము రావలయును.

౩. సుపర్ణమానమును విలిపివేయుటవలన సంభవించిన నష్టమునకు పరిహారము కావలయును.

౪. లెక్కలేనంత నాశనములను ప్రపంచ చెట్టింగులను బాధ్యతను బ్రిటిషువారే వహింపవలయును.

అంతర్జాతీయ మగు ఆచారము ననుసరించి. సంధులను ఒప్పుకొననటుల సిసిన చేరాలను. సంధిసమయమున ప్రత్యేకముగా పార్లమెంటుల యనుమతికి ఆ సంధులను పంపవలయును అను యేర్పాటును ఒప్పుకొన్న సెగాని. పార్లమెంటుల యనుమతులకు బంపు నవసరముండదు. సాధారణముగా అట్టి షరాలు గల సంధిపత్రము చెల్లును. ఇది బ్రిటిషువారి వాదము. డివెలరాగారు దీనిని ఖండించుచు, అంతర్జాతీయాచారమును బట్టియే ముఖ్యమైన వివాదాంశము అయినను పార్లమెంటుల సమ్మతి యవసరమనుచున్నారు. సంధి యనంతరము ఆ సంధి ఐర్లాండులో శాసనములో యిమిడ్చబడియుండుట జూచి, ఐరిషువారు, సంధిని ఒప్పుకొనిన వారేయగుచున్నారనియు. కొన్ని యేర్పాటులు తాత్కాలికములైనను మరల మార్చబడు నంతవరకు క్రమమైనవేననియు, వార్షికముల ను ఐరిషువారు కర్తలగుటచే వారు వాటిని చెల్లింపకుండ నిల్పుటకు హక్కులేదనియు బ్రిటిషువారి వాదము.

బ్రిటిషువారు విధించిన ౪౦౦ కోట్ల పౌనుల ఎక్కువ పన్ను కొజాలదని వారు వాదించుచున్నారు.

సువర్ణమానము నాపుటవలన ఐరిషువారికి లాభమే కలిగెననియు. ఏట్లనను బ్రిటిషు ధనాయిత్తములో నామేమి చేసికొనజాలనని యెక్కువ మందిని అనియు బ్రిటిషువారు వాదించుచున్నారు.

ఉత్తర ఐర్లాండుతో గావించుకొనిన యొప్పందములో ఉత్తర ఐర్లాండు స్వతంత్రమైన ఐర్లాండు రాజ్యములో చేరదు సంకల్పమున, ఉత్తర ఐర్లాండు వార్షికములవలని ఉపయోగము లభింపవలయునని యేర్పాటు చేయబడియున్నది. కొంత ఐర్లాండు వార్షికములను దాచుకొనుట యుక్తమని అని డివెలరాగారి వాదము.

శోధనఖండులో కొంతభాగమును యిచ్చు విషయమును బ్రిటిషువారు ఆలోచించుటకు నిరసించిరి. రెండింతల పన్ను విషయమై సంప్రదింపులు జరుపుటకు ఇరు ప్రభుత్వములును సిద్ధము.

అమెరికా అధ్యక్షుని యెన్నిక ప్రచారము తీవ్రముగా నున్నది

న్యూయార్కు; నవంబరు ౧.

శుక్రవారము మధ్యమున మేడిసన్ స్క్వేయరు తోటలో హూవరుగారిచ్చిన యుపన్యాసము అధ్యక్షుని యెన్నిక విషయమున చేయబడు ప్రచారమును పరాకాష్టకు తెచ్చినది. హూవరుగారి రిపబ్లికను పక్షమునకు జెందినవారు. ఆతోటలో ఉపన్యాసము వినుటకు వచ్చియుండిన ౨౦ వేల జనులు రిపబ్లికనులు సాధించిన రక్షణ సుంకములపద్ధతి విడనాడబడుచో నూర్లకొలది పెద్దనగరములలోను వేలకొలది చిన్నపట్టణములలోను వీధులలో గడ్డిపెరుగునని ఘోషించిరి. డెమొక్రేట్ల తరఫున అధ్యక్షపదవికి యెన్నికచు రూజువెల్టుగారు రక్షణ సుంకములను తగ్గించుటయను. చెలామణిని విపరీతముగా హెచ్చించుటయను చేసిన సూచనలను ఉపన్యాసశ్రోతలు దూషించిరి.

ఇదివరకుండే మెసచుసెట్సులో సేలమువద్ద రూజువెల్టుగారు వేలకొలది డెమొక్రేట్ల ముందర ఉపన్యసించుచుండెను, వారు మార్చినెల ౪ వ తేదివాడు యిప్పుడున్న కాంగ్రెసు పోయినప్పుడు అరికడుస్సి యనెడు మాంద్యమనుడు పదిఆరు గులలో నున పూడ్చబడునని చెప్పిరి. నిరుద్యోగులను బెదరించుటకు ప్రయత్నించుచున్నట్లు రిపబ్లికనులపై నిందమోపిరి. నిరుద్యోగులకు ఫెడరలు ప్రభుత్వమువారు సహాయము చేయవలెనియు చెప్పిరి.

ఈవిధముగా రిపబ్లికనులును డెమొక్రేటులును ఒకరినొకరు దూషించుకొనుచుండ, యింకొక ప్రక్క సోషలిస్టు పక్షవాదియగు నార్మనుథామసుగారు బఫెలో వద్ద ఉపన్యసించుచు తక్కిన రెండుపక్షముల వారిని దూషించిరి. వీరును అధ్యక్ష పదవికి యత్నించుచున్నారు. తక్కిన రెండు పక్షములవారును ఆమ్మకపు సరకులపై పన్నులువిధించి అంతకంతకు బరువగుచున్న జీతకలోపమును కూలి వాండ్రపై బడద్రోయుటకు ప్రయత్నించుచున్నారని థామసుగారు చెప్పిరి.

లాంకషైరు ఆరోపణలకు జపాను జవాబు

జపాను బట్టల మిల్లుల ప్రశస్తి

ఇంతకుముందు లాంకషైరు వర్తకులు జపానువారు బ్రిటిషువారి ట్రేడుమార్కుల నుపయోగించి యిండియాతోటి వ్యాపారములో చాలాభాగమును ఆక్రమించుచున్నారని ప్రకటించియుండిరి. జపాను కాన్సలుగారు దీనికిజవాబుగా నీక్రింది ప్రకటన గావించుచున్నారు.

"లాంకషైరునకు వరుసగా వచ్చిన కష్టములతో నాకు సానుభూతి గలదు. పోయిన మార్కెట్టును తిరిగి రాబట్టుకొనుటకు వారు పడుపాట్లకు నేను కాదనను కాని మావ్యాపారమును దూషించుట తగదు. జపానువారు బ్రిటిషు ట్రేడుమార్కులను దొంగిలించుచున్నారనుట వ్యర్థమైననింద. జపానుమిల్లుల పరిశ్రమ ప్రపంచ ఖ్యాతి గాంచినది. మా ట్రేడుమార్కులు సరకు రకము లెస్సగా పరిశీలించి చేయబడినవి. భారతదేశమున వస్తువులు కొనువారి ప్రవృత్తికి తగినట్లు మేము మావర్తకలాంఛనముల నేర్పరచుకొనినారము. ఇతర దేశములనుండి సంగ్రహింపవలసిన అవసరము మాకు లేదు. లాంకషైరువారు అవసరమునకు తగినట్లుగా తమ వ్యాపారమును చక్కబెట్టుకొనుటకు మారు ఇతరదేశములపై వ్యర్థారోపణలయందు కాలము రిత్తపుచ్చరు గాక."

(అ. ప్రె.)

REG No N 45

RegNo.M.2185

STAMP

Printed and published by G. Rama krishna Reddy at the Golkonda power Press, Hyderabad and K. Balakrishna Reddy.